నేడు కొనకనమిట్లలో స్పందన కార్యక్రమం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలో నీ బాలురవస్థితి గృహం నందు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ఇన్‌ఛార్జ్ తాహసిల్దార్ సాజిదా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు హాజరు అవుతారని మండలంలో ప్రజలు వారి వారి సమస్యలను స్పందన కార్యక్రమంలో అర్జీలు ఇచ్చి వారి సమస్య పరిష్కరించుకోవాలని తాహసిల్దార్ పేర్కొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

రుణ అమలు విధానంపై లబ్ధిదారులకు అవగాహన

విశాలాంధ్ర-ముండ్లమూరు: ప్రభుత్వం పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ కింద రుణాల అమలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించినట్లు డీపీఎంఎల్‌హెచ్‌పి డేవిడ్ అన్నారు. స్థానిక వైకేపీ కార్యాలయంలో గురువారం లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు యూనిట్లు ప్రారంభించాలని, ప్రారంభించిన యూనిట్ పైన ఆదాయం తీసుకు రావాలని, వచ్చిన ఆదాయంలో తీసుకున్న బ్యాంకు రుణం తీర్చుకుంటూ జీవనోపాదుల అభివృద్ధి చేసుకోవాలన్నారు. సభ్యుల యొక్క జీవన ప్రమాణాలను పెంచు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎం బ్యాంకు లింకేజీ జి సుబ్బా రావు, వైకెపి ఏపీఎం ఎం హనుమంతరావు, వైకేపీసీసీ గురవయ్య, డేవిడ్, అకౌంటెంట్ మార్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 50వేలు నష్టపరిహారం ఇవ్వాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : రాష్ట్రంలో వర్షాభావంతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం యర్రగొండపాలెంలో సీపీఐ రాష్ట్ర బృందం వర్షాభావంతో నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో 18 జిల్లాల్లో దుర్భరమైన కరువు పరిస్థితులు నెలకొన్నాయన్నారు. రాష్ట్రంలో దాదాపు 400 మండలాల్లో తక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ రాష్ట్రంలో ఖరీఫ్లో వేయవలసిన పంట 30 లక్షల వరకు తగ్గిందన్నారు. పశ్చిమ ప్రాంతంలో కొంతమంది రైతులు పొలం సాగు చేయలేదని అన్నారు. వేసిన పంటలకు పూర్తిగా నీరు అందక వ్యవసాయం చేయడా నికి రైతులు ఇబ్బంది పడుతున్నారు. పొగాకు పంటకు డ్రిప్పుతో నీరు అందించేందుకు కూడా వసతి లేకుండా పోయిందన్నారు. పశ్చిమ ప్రాంతంలో వేసిన పత్తి ,మిర్చి ఇతర పంటలకు ఒక్క రూపాయి కూడా వచ్చే అవకాశం లేకుండా పోయిందని ఆయన అన్నారు. వేసిన పంటలకు నీను అందక పంటలు వెండిపోతున్నాయి. రైతులకు తినడానికి తిండి లేక నానా ఇబ్బందులు పాలవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక మంత్రి కూడా పట్టించుకోవట్లేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో వ్యవసాయం గురించి రైతులు గురించి పట్టించుకునే మంత్రి ఎమ్మెల్యేలు లేరన్నారు. రాష్ట్ర జగన్మోహన్ రెడ్డి అధికార పార్టీ నాయకులు మంత్రులు ఎమ్మెల్యేలు పంట బాట పట్టాలని ప్రతి ఒక్కరూ పొలాలను పరిశీలించి నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసి రైతులను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. వర్షాభావంతో నష్టపోయిన పంటలకు దాదాపు ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం అందించాలని సిపిఐ పార్టీగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉన్న మండలాలన్నీ వర్షపు శాతం ఎంత ఉందని అంచనా వేసి తక్కువ వర్షపాతం ఉన్న మండలాలన్నీ కూడా కరువు మండలాలుగా ప్రకటించి నష్టపరిహారం అందించేందుకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. వ్యవసాయం చేసేందుకు బ్యాంకులో తీసుకున్న అప్పును రైతులకు

రుణమాఫీని చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఈరోజు రైతు పరిస్థితి దయనీయంగా మారిందని రైతులు ఆదుకోకపోతే రైతులు మనగూడ లేదని అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టి వ్యవసాయానికి అనుసంధానం చేసి రైతులను ఆదుకో వాలని తెలియ జేశారు. తాగునీటి సమస్యను గ్రామ స్థాయిలో పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వ్యవసాయం కరువు కోరలో కూరుకుపోయిన సందర్భంగా సీపీఐ బృందం పరిశీలించిన అనంతరం నివేదికలను సమర్పించి రైతుల సంఘాలు కార్మిక సంఘాలు కూలీ సంఘాలు ఇతర రాజకీయ పార్టీలతో ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మన పొరుగు రాష్ట్రంలో కర్ణాటకలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కేంద్ర మిటీలను ఏర్పాటు చేసి పరిశీలించి. కరువు నివేదికలను కేంద్రానికి పంపించారని అదేవిధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎందుకు చేయటం లేదని ఆయన నిలదీశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ

కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఐ సీనియర్ నాయ కులు టిసిఎస్ చెన్నయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి.గురునాధం, త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య రైతు సంఘం నాయకులు సాంబశివయ్య వీరాయిపాలెం రైతులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాస రచన పోటీలో త్రిపురాంతకం విద్యార్థిని జిల్లా స్థాయికి ఎంపిక

విశాలాంధ్ర-త్రిపురాంతకం: త్రిపురాంతకం మండల జిల్లా పరిషత్ పాటశాల విద్యార్థిని వ్యాస రచన పోటీల్లో జిల్లా స్థాయికి ఎంపికైంది.గత కొద్ది రోజుల క్రితం పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వ్యాస రచన పోటీలు నిర్వహించారు. అందులో త్రిపురాంతకం జిల్లా పరిషత్ పాటశాల 10 తరగతి చదువు తున్న విద్యార్థిని యం. శ్రావణి వ్యాస రచన పోటీల్లో అత్యధిక ప్రతిభ కనపరిచింది.అత్యధిక ప్రతిభ కనబరచిన శ్రావణీ కి ప్రకాశం జిల్లా యస్ పి మల్లికా గార్గ్ బహుమతిని అందిచి అబినందిచారు. అత్యధిక ప్రతిభ కనపచి ప్రకాశం జిల్లా యస్ పి చేతులు బహుమతి అందుకున్న శ్రావణీని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పాటశాల ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు.

అమ్మ ఆశ్రమంలో భోజన సౌకర్యం

విశాలాంధ్ర-గిద్దలూరు: పట్టణంలోని కొంగలవీడు రోడ్డు నూతన అయ్యప్ప స్వామి గుడి పక్కన ఉన్న అమ్మ ఆశ్రమం నందు మండలంలోని నల్లగట్ల గ్రామానికి చెందిన పొట్టేటి నాగార్జున రెడ్డి ఆయన తల్లి పొట్టేటి వెంకటలక్ష్మి జ్ఞాపకార్థం 2వ వర్ధంతి సందర్భంగా గురువారం ఆశ్రమంలో మాంసాహారాలతో రుచికరమైన భోజనం ఏర్పాటు చేశారు.దాత మాట్లాడుతూ అమ్మ ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు భోజన సౌకర్యం కల్పించాలని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి తెలియచేయగా అమ్మ ఆశ్రమంలోని వృద్ధులకు బోధన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.అలాగే పిఆర్ కాలనీలో సంజీవిని ఆశ్రమంలో 15 మందికి భోజన సౌకర్యం ఏర్పాటు చేస్తానని ఆయన తెలిపారు.వృద్ధులకు భోజన సౌకర్యం కల్పించడం మహాపుణ్య కార్యక్రమమని అమ్మ ఆశ్రమం వ్యవస్థాపకురాలు సిరిగిరి తిరుపతమ్మ,ఓ రాజశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పొట్టేటి నాగార్జున రెడ్డి కుటుంబ సభ్యుల తోపాటు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి,అమ్మ ఆశ్రమం వ్యవస్థాపకురాలు సిరిగిరి తిరుపతమ్మ, సామాజిక కార్యకర్త రామకృష్ణ,రంగస్వామి, తిమ్మిశెట్టి అనంతలక్ష్మి,అమ్మ ఆశ్రమంలోని వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

దశ దిన ఖర్మ మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

విశాలాంధ్ర- సీఎస్‌పురం : సీఎస్‌పురం గ్రామానికి చెందిన జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థి బొబ్బూరి శ్రీనివాసులు దశ దిన ఖర్మ కార్యక్రమం గురువారం జరిగింది.ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పాల్గొని శ్రీనివాసులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు కనిగిరి మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహా రెడ్డి మరియు జనసేన రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు మరియు టిడిపి నాయకులు విద్యా సంస్థలు సెక్రటరీ & కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, కోవిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదర్ బి బుజ్జి, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, పాలగుళ్ల మల్లిఖార్జునరెడ్డి, బోయళ్ళ నారాయణరెడ్డి, పాలకొల్లు వెంకటరెడ్డి, శ్రీరాం శ్రీనివాసులు, మన్నేపల్లి చిన్ని, మన్నేపల్లి పెద్దన్న, సంగిశెట్టి పిరయ్య నాయుడు, బోయిన మహేంద్ర, తోట వెంకటేశ్వర్లు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఊరించిన వర్షం

విశాలాంధ్ర-ముండ్లమూరు: (మండలంలోని పలు గ్రామాల్లో గురువారం మధ్యాహ్నం తుంపరవర్షం కురిసింది. సక్రమంగా వర్షాలు లేక రైతులు తీవ్రంగా ఇబ్బందులు గుంవుతున్నారు. అయితే మధ్యాహ్నం వర్షం బాగా కురిసేలా వాతావరణంలో మార్పులు రావడంతో రైతులు సంతోషించారు. మధ్యాహ్నం సమయంలో పులిపాడు, పసుపుగల్లు, ఉల్లగల్లు, రెడ్డినగర్, బసవపురం గ్రామాలలో కొద్దిసేపు తేలకపాటి జల్లులు కురిసి వెంటనే తెరపిచ్చింది. రైతులు నిరాశకు గురయ్యారు. కుండపోతగా వర్షం కురిస్తే వాడు ముఖం పట్టిన పంటలకు జీవం వస్తుందన్న ఆశతో రైతుల ఉన్నారు.

నేడు టీడీపీ విస్తృత స్థాయి సమావేశం

విశాలాంధ్ర దర్శి :- దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం ఉదయం 10 గంటలకు స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించడం జరుగుతుందని మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు తెలిపారు. సమన్వయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరు కావలిని అన్నారు.

బి కె ఎం యు మహాసభలకు హాజరైన జూపల్లి

విశాలాంధ్ర దర్శి :- బీహార్ రాష్ట్రంలోని పాట్నా పట్టణంలో నిర్వహిస్తున్న బి కే యం యు జాతీయ మహాసభలు ఈనెల రెండవ తేదీ నుండి 5వ తేదీ వరకు జరుగుతున్న సందర్భంగా మహాసభలకు దర్శి నుండి జూపల్లి కోటేశ్వరవు హాజరయ్యారు. ప్రాంగణంలో తెలంగాణ మరియు కేరళ ప్రతినిధులతో ఆంధ్రప్రదేశ్ బి కే యం యు రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రకాశం జిల్లా కే ఎం యు ఉపాధ్యక్షుడుజూపల్లి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వడ్డీ లేని రుణాలు అందించిన వాసవి క్లబ్

చెక్కులు అందజేస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

విశాలాంధ్ర నాగులుప్పలపాడు :- వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి పథకం కింద వడ్డీ లేని రుణాలను గురువారం ఉప్పుగుండూరులో పలువురికి అందజేశారు. వాసవి క్లబ్ లో సభ్యులుగా ఉన్న ఒక్కొక్కరికి 25 వేలు చొప్పున 8 మందికి రెండు లక్షల రూపాయలను క్లబ్ ఐఇసి అధికారి కొంజేటి వెంకట సురేష్ బాబు, అమరా వెంకట సుబ్బారావు సమక్షంలో క్లబ్ అధ్యక్షులు దేశు రవి సుధాకర్ అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు అమర వేణు, పులకణం రాజా తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి కట్లలో గడపగడపకు మన ప్రభుత్వ

విశాలాంధ్ర-కోనకనమిట్ల : మండలంలోని చిన్నారి కట్ల గ్రామంలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి రెండవ రోజు గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ సంక్షేమ పథకాలపై ఇంటి యజమానులను అడిగి తెలుసుకున్నారు అందరు బాగున్నారా అంటూ ఆప్యాయంగా పలకరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు పాదయాత్రలో ఇచ్చిన హామీలు మేరకు నవరత్నాల పథకాలను అమలు చేసి అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేస్తున్న మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు అనంతరం ఇంటి యజమానులకు సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు గడపగడపకు వచ్చిన ఎమ్మెల్యేకు చిన్నారి కట్ల ప్రజలు ఘనంగా స్వాగతం పలికి వారి అభిమానాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణ జడ్పిటిసి సభ్యుడు ఏడుకొండలు వైసీపీ మండల కన్వీనర్ ఎం శంకర్ రెడ్డి మాజీ ఎంపీపీ ఉడుముల రామనారాయణరెడ్డి మాజీ సర్పంచి ఉడుముల గురువారెడ్డి సర్పంచ్ గోసుల అనురాధ ఎంపిటిసి సభ్యురాలు ఉడుములధనలక్ష్మి రేగడపల్లిసొసైటీ అధ్యక్షుడు కామసాని వెంకటేశ్వర్ రెడ్డి మండల సచివాలయం కన్వీనర్ సూరవారపు పెద్ద వెంకటరెడ్డి, వైసీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొల్లు రవీంద్ర మీద అక్రమ మద్యం కేసు నమోదు

విశాలాంధ్ర- పెద్ద దోర్నాల: జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడునారా చంద్రబాబు నాయుడు మీద రాష్ట్ర బీసీ సాధికార సంఘం అధ్యక్షులు కొల్లు రవీంద్ర మీద అక్రమ మద్యం కేసు నమోదు చేసి నందున బీసీ నాయకులు మండిపాటు దోర్నాల మండలంలోని పార్టీ ఆఫీసులో గురువారం విలేకరుల సమావేశంలో బీసీ నాయకులు మాట్లా డుతూ నాలుగున్నర సంవత్సరాలుగా కల్తీ, నాసిరకమైన మద్యం అమ్మి లక్ష కోట్లు దోచుకున్న జగన్‌రెడ్డి- చంద్రబాబు హయాంలో మద్యం కుంభ కోణం జరిగిందంటూ కేసు పెట్టడం హేయం. చంద్ర బాబు నాయుడు, కొల్లురవీంద్ర పై తప్పుడు కేసు నమోదు చేయ డాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం, అలాగే వరసగా చంద్రబాబు గారిపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేసి సైకో అనందం పొందుతూ రాష్ట్ర అభివృద్ధిని తుంగలో తొక్కి శునకానందం పొందుతున్నాడు. సైకో జగన్ రెడ్డి ప్రజలు వైకాపాకు 151 ఎమ్మెల్యేలను 23 మందిని ఎంపీలను ఇస్తే పరిపాలన చేయటం చేతకాక రాష్ట్రంలో బీసీ నాయకుల మీద కేసులు పెట్టడం హేయమైన చర్య తొందర్లోనే వైకాపా ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపడానికి, బీసీలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న బీసీ నాయకులు ఒంగోలు పార్లమెంటు టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య,(బీసీ) దోర్నాల మండల బీసీ సెల్ అధ్యక్షుడు కడిమెట్ల శ్రీనివాస యాదవ్, కటికలశ్రీనివాస రావు, మిరియాల వెంకట రమణ, కళ్ళే రవి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-పామూరు: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసమర్ధ పాలనలో రాష్ట్రాభివృద్ధి పుట్టుబడిందని, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మండల టీడీపీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలోని ఆకుల వీధి దేవస్థానం వీధిల్లో బాబు ష్యురిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ- కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 2024 ఎన్నికల్లో ఓటమి భయంతో ప్రశ్నించే ప్రతిపక్షాలపై దాడులను ప్రోత్సహిస్తున్నారని, సంక్షేమ పథకాల పేరుతో అవినీతి దోపిడి విచ్చలవిడిగా సాగుతు ందని విమర్శించారు. ఇంటింటా తిరుగుతూ వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను వివరించే కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి, పందిటి హరీష్, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటే శ్వర్లు, ఇర్రి కోటిరెడ్డి, మద్దిశెట్టి రమాదేవి, గుంటుపల్లి శ్రీను,మొబీనా మౌలాలి, ఆర్ ఆర్ రఫీ, హజ్రత్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు - డాక్టర్ ఉగ్ర

విశాలాంధ్ర- కనిగిరి : ప్రజల సమస్యలు పట్టించుకోకపోతే వైసిపి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని కనిగిరి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాచ వరంలో గురువారం మన ఊరు మన ఉగ్ర కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. సందర్భంగా ఆయన మాటా డుతూ సంక్షేమం పేరుతో సంక్షోభ పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వం పై ప్రజలు ఆగ్రహం గా ఉన్నారని వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కనిగిరి ప్రాంత ప్రజల సమస్యలు తీర్చేందుకు, కనిగిరి ప్రాంతం అభివృద్ధి చేసేందుకు వచ్చే ఎన్నికల్లో తనను ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజలకు వివరించారు. బాబుతో నేను సైతం కరపత్రాలను పంపిణీ చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసులరెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, తమ్మినేని వెంకట్ రెడ్డి, టిడిపి నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి, ముచ్చుమారి చెంచిరెడ్డి ,షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, తమ్మినేని సురేంద్ర రెడ్డి, నంబుల కొండయ్య, గుడిపాటి ఖాదర్, షేక్ బారాయ్ మామ్, చతదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన ఉపాధ్యాయుడికి సన్మానం

రాఘవరావుని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరు లోని ఆదర్శ పాఠశాలలో పిజిటి కామర్స్ ఉపాధ్యాయుడుగా పని చేస్తూ పదోన్నతి పొందిన రాచకొండ రాఘవరావును గురువారం ఉపాధ్యాయులు అందరూ పూల మాలలతో దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కే పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలలో చిత్తశుద్ధితో పని చేస్తే ప్రజా మన్ననలు పొందుతారని అన్నారు. రాఘవరావు విద్యార్థుల పట్ల అంకిత భావంతో పనిచేశారని కొనియాడారు. విద్యార్థుల ఉన్నత అభ్యున్నతికి ఆయన ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. రాఘవరావు కర్నూలు జిల్లా ఆలూరు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్‌గా పదోన్నతి పై వెళ్లారు. అనంతరం ఉపాధ్యాయులు ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాదు వెంకటేశ్వరరెడ్డి, శ్రీ విద్యా, సుజాత, తులసి, అనురాధ, యమలేశ్వరాచారి, అశ్విని, గ్రేషి, లక్ష్మీ నారాయణ, శ్రీదేవి, నరసింహారావు, నరసిం హారెడ్డి, చాంద్ బాషా, జానకిరామయ్య, జాషువా డానియల్, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-తర్లుపాడు: మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు విడుదలైన సందర్భంగా మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య, వాణిజ్య విభాగం కార్యదర్శి పుచ్చనూతల గోపినాథ్ చౌదరి, తర్లుపాడు మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, తర్లుపాడు యూత్ అధ్యక్షులు మేకల వెంకట్ యాదవ్,ఉపాధ్యక్షులు షైక్ ఖైరు బాషా,తర్లుపాడు గ్రామ అధ్యక్షులు గౌతుకట్ల సుబ్బయ్య, కార్యదర్శి ఈర్ల కాశయ్య,తర్లుపాడు మండల బీసీ సెల్ అధ్యక్షులు గుర్రపుశాల నరసింహ, టిడిపి తర్లుపాడు మండల నాయకులు కాళంగి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ ఏసుదాసు, పెద్దిరాజు, పెసల వెంకటేశ్వర్లు, అంగిరేకుల బాలకోటయ్య,వై వెంకటరెడ్డి, కె కాసిరెడ్డి,ఈర్ల శ్రీనివాసులు, వనపర్తి నాగేంద్ర తర్లుపాడు గ్రామ కార్యకర్తలు పొదిలి వెంకటేశ్వర్లు, ఐ టీడీపీ శ్యామ్, గణేష్, సాయి,మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిని పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-పర్చూరు: గ్రామాల అభివృద్ధిని అధికారులు పరిశీలించారని ఎంపిడిఓ ప్రద్యుమ్నకుమార్ తెలిపారు. మండలంలోని ఏదుబాడు, నూతలపాడు, పెద్దివారిపాలెం, రమణాయపాలెం, అడుసుమల్లి గ్రామాలలో గురువారం గ్రామదర్శిని కార్యక్రమం జరిగింది. పంచాయతీ పరిధిలో జరిగే అభివృద్ధి పనులను అధికారులు పరిశీలించారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు అమలవుతున్న పథకాలపై సమగ్రంగా పరిశీలించారు. గ్రామ దర్శినిలో పాల్గొన్న అధికారులు ఫిషరీష్ ఏడీ సైదా, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు శ్రీనివాసులు, ఏవీఎల్ ప్రసాద్, శ్రీనివాసరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి రమేష్‌బాబు, గ్రామసచివాలయ ఉద్యోగులు, సర్పంచ్‌లు, కార్యదర్శులు ఉన్నారు.

అగ్గి తెగులు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

వరిలో రైతులకు యాజమాన్య పద్ధతులు వివరిస్తున్న వ్యవసాయ అధికారులు

విశాలాంధ్ర ముండ్లమూరు : (వరి పంటలో అగ్గి తెగులు ఆశించిందని దాని పట్ల రైతుల అప్రమత్తంగా ఉండాలని దర్శి వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త ఎల్ రాజేష్ చౌదరి అన్నారు. మండలం లోని ఉలగల్లు గ్రామంలో గురువారం పొలంబడి కార్యక్రమం దర్శి సబ్ డివిజన్ వ్యవసాయ ఏ డి ఏ బాలాజీ నాయక్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ కార్య క్రమం మండల వ్యవసాయ అధికారి ఎండి ఫారుక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటలో తెగుళ్ల పురుగులు గమనించి వాటి యాజమాన్యం పద్ధ తుల గురించి రైతులకు తెలియజేశారు. అక్కడక్కడ వరిలో అగ్గి తెగులు ఆశించిందని వాటి నివారణకు ట్రైసైక్లోజోల్ మందు ఎకరానికి 120 గ్రాములు, నల్లి నివారణకు ప్రొఫెనోఫాస్ ఎకరా నికి 400 మిలీ గ్రాముల పిచికారి చేయా లని సూచించారు. పొలం గట్లపై ఉన్నటువంటి కలుపు మొక్కలు లేకుండా నివారించుకోవాలని రైతులకు తెలియ జేసినారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

పెద్దారవీడును కరువు మండలంగా ప్రకటించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు డి సోమయ్య డిమాండ్

విశాలాంధ్ర-పెద్దారవీడు: మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మండల తాహసిల్దార్ కార్యాలయం ముందు రైతులు, వ్యవసాయ కూలీలతో ధర్నా నిర్వహించి అనంతరం తాహసిల్దార్ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో ప్రకాశం జిల్లాలో ఒక్క మండలం కూడా లేకపోవడంతో తీవ్ర అభ్యంతరకరమని, పశ్చిమ ప్రకాశం జిల్లాను రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని, వివక్షత ప్రదర్శిస్తుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పెద్దారవీడు మండల కార్యాలయంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దగ్గుపాటి సోమయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశ్చిమ ప్రాంతం పట్ల చిన్నచూపు ప్రదర్శిస్తుందని, పూర్తి అయిన వెలుగొండ ప్రాజెక్టు నీటిని విడుదల చేయకపోవడం, కరువును గుర్తించకపోవడం తీవ్ర అన్యాయమని అభ్యంతరం వ్యక్తం చేశారు. మండలంలో 70 శాతం భూములలో పంటలు ఎండిపోయాయని, రైతులు లక్ష రూపాయలు పెట్టుబడులు మొత్తం కూడాను వెనక్కి తిరిగి రాని పరిస్థితి ఏర్పడిందని, తాగునీటిక సైతం కటకలాడుతున్నారని, పశువులు నీరు లేక వలసలు వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడిందని అయినా ప్రభుత్వం దృష్టిలో తీవ్రమైన వెనుకబడి,వర్షం మీదనే ఆధారపడిన పశ్చిమ ప్రకాశంలో కరువు కనిపించకపోవడం మన ప్రాంత రాజకీయ నాయకుల చిత్తశుద్ధిని తెలియజేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కరువు మండలంగా ప్రకటించాలని, కరువు సహాయక చర్యలు చేపట్టాలని, ఎండిన అన్ని రకాల పంటలకు నష్టపరిహారం చెల్లించాలని, పూర్తి అయిన వెలుగొండ ప్రాజెక్టు మొదటి సారంగం ద్వారా నీటిని వెంటనే కనీసం 10 టిఎంసిలకు తగ్గకుండా విడుదల చేసి రైతులను ఆదుకోవాలని, ఉపాధి హామీ పథకం పనులు వెంటనే ప్రారంభించి, రోజు కూలి 600 రూపాయలు వచ్చేలాగా పనులు ప్రారంభించాలని సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ గారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు గుండారెడ్డి నాగిరెడ్డి, అల్లు పెద్ద అంకిరెడ్డి, అళ్ళు సుబ్బ రాయుడు, గొట్టం శ్రీరాములు, బుక్క ఆవులయ్య, గుండారెడ్డి గోవిందరెడ్డి, మూడమంచు సుబ్బయ్య, అల్లు వెంకట సుబ్బారెడ్డి అల్లు కోటిరెడ్డి,అల్లా రాములు తదితరులు పాల్గొన్నారు.

అనాధలకు అన్నదానం

విశాలాంధ్ర - ఒంగోలు : సమా జంలో మానవీయత విలసిల్లేలా పుట్టిన రోజులను ఆర్భాటాలకు పోకుండా అనాధలకు అన్నదానం, వస్త్రదానం, ఇతర వితరణలు ద్వారా సేవా వేడుకగా ప్రజలు జరుపుకోవాలని ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు అన్నారు. ప్రవాస భారతీయులు వంకాయలపాటి సాంబశివరావు,కవితల కుమారుడు ప్రీతమ్ అమర్త్య జన్మదిన వేడుకలు సేవా కార్యక్రమాలతో గురువారం నిర్వహించారు.ప్రీతమ్ అమర్త్య మేనత్త కొమ్మి రాజేశ్వరి రమణయ్య దంపతుల ఆధ్వర్యంలో ఒంగోలు హౌసింగ్ బోర్డ్ కాలనీలోని బొమ్మరిల్లు అనాధచిన్నారుల ఆశ్రమం నందు కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ ప్రీతమ్ అమర్త్య 21వ పుట్టినరోజు సందర్భంగా బొమ్మరిల్లు లోని 80 మంది చిన్నారులకు నూతన వస్త్రాలతో పాటు మంచి పౌష్టికాహారంతో కూడిన భోజనం ఏర్పాటు చేసి ప్రీతమ్ కుటుంబ సభ్యులు మానవత్వం చాటారని తెలిపారు. ప్రీతమ్ అమర్త్య మేనత్త కొమ్మి రాజేశ్వరి మాట్లాడుతూ.. ప్రీతమ్ పుట్టినప్పటి నుంచి 20 ఏళ్ళుగా ఆర్భాటాలు పోకుండా సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకుంటున్నామని, అందరూ ఇలా సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సేవా కార్యక్రమాలలో వంకాయలపాటి సత్యవతి. మారెళ్ళ రాజేశ్వరి. కావ్య. అరుణ. శ్రీదేవి. శివం ఫౌండేషన్ వ్యవస్థాపకులు గొల్లపూడి శ్రీహరి బొమ్మరిల్లు నిర్వాహకులు ఖాసిం. రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

పేదలకు పట్టాలు ఇవ్వాలని దౌర్జన్యం చేసిన సీఐపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - ఒంగోలు : అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామంలో పేదల గుడిసెలపై ప్రభుత్వ దమనకాండకు, పేదలపై మరియు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి రాంగోపాల్, సీపీఎం జిల్లా నాయకులపై ఇటుకలపల్లి సీఐ నరేంద్ర రెడ్డి దౌర్జన్యానికి నిరసనగా స్థానిక సాగర్ సెంటర్లో నిరసన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి సీపీఎం నగర కార్యదర్శి జి రమేష్ అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి గారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా కల్లూరు గ్రామంలో పేదలు 150 మంది గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారు. ప్రభుత్వం పోలీసులు పేదల గుడిసెలు పీకి అడ్డుకోబోయిన సీపీఎం నాయకులు పై బూతులతో కాలర్ పట్టుకుని సీఐ దౌర్జన్యం చేసి రౌడీ లాగా వ్యవహరి ంచారు. దీనిని సీపీఎం ప్రకాశం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నాదన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తున్నాం అని రాష్ట్ర ముఖ్యమంత్రి గొప్పలు చెప్పుకొంటూపేదలపై దౌర్జన్యం చేస్తుంటే ఏమి చేస్తున్నారు. ఇప్పటికైనా పేదలకు పట్టాలు ఇవ్వాలని దౌర్జన్యం చేసిన సీఐ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ పేదలకు - ధనికులకు మధ్య రాష్ట్రంలో పోరాటం జరుగుతుందని చెప్పే ముఖ్యమంత్రి నిన్న పేదలపై దౌర్జన్యం, గుడిసెలు కూల్చి వేయటం జరిగితే దీన్ని ఏ విధంగా చూస్తారో చెప్పాలని కోరారు. పెత్తందారులైన వైఎస్ఆర్ పార్టీ నాయకులు పేదలపై దౌర్జన్యం, ఎమ్మెల్యే జోక్యం ఉండటం కారణంగా ఆ విధంగా జరిగిందన్నారు. తక్షణం పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పీ కల్పన బి రఘురాం వి. బాలకోటయ్య సిహెచ్ వినోద్ సీపీఎం నగర కమిటీ సభ్యులు, మహేష్, యస్.డి హుస్సేన్ 'దారా వెంకటేశ్వర్లు ఐద్వా నగర కార్యదర్శి జి. ఆ ది లక్ష్మి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర-కనిగిరి: పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పరిశీలించారు. . గురువారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులు హాజరు పట్టికను తనిఖీ చేసి విద్యార్థుల హాజరును బట్టీ భోజనం ఏర్పాటు చేయాలని సూచించారు .రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం సంబంధించి అవసరమైన వంటగది నిర్మాణం నాడు-నేడు నిధులతో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. పాఠశాలలో విద్యార్థులు కూర్చొని చదువుకొనుటకు బల్లాలు ఏర్పాటు చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు టీ. పద్మజ రాణీ, ఉపాధ్యాయులు యేసురత్నం తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ పొలంబడి కార్యక్రమం

వ్యవసాయ అధికారిణి దుంగస్వరూప

విశాలాంధ్ర-కంభం: కంభం మండలంలోని తురిమెళ్ళలో గురువారం మండల వ్యవసాయాధికారిణి దుంగ స్వరూప ఆధ్వర్యంలో వైస్సార్ పొలం బడి కార్యక్రమాన్ని నిర్వహించారు.వ్యవసాయాధికారిని దుంగ స్వరూప మాట్లాడుతూ, వారి పైరు 75 రోజుల దశలో ఉంది. ప్రస్తుతం వరి పైరులో సుడి దోమ, దోమ పోటు ఉంటుంది. వరిపొట్టదశ, ఈనిక దశాల్లో ఎక్కువగా పిల్ల ,పెద్ద దోమ నీటి మట్టంపై ఉండి, దుబ్బల నుండి రసం పీల్చటం ద్వారా నష్టం కలుగ జెస్తాయి. నివారణకు బుప్రోఫేజిన్ 1.6 ఎం ల్ లేదా పైమెట్రోజిన్ 0.6 గ్రాములు, ట్రైఫ్లూమిజోపైరిమ్ 0.486 ఎం ల్,లేదా డైనోటేఫూరాన్ 0.4 గ్రాములు లీటరు నీటిలో కలిపి ఏదో ఒకటి వారంరోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయటం వలన నివారించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ సీ హెచ్.పాపారావు, క్షేత్ర స్థాయి గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర, తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడు లోని ఎస్సీ పాలెం లో మార్కాపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ టిడిపి నాయకులు వనపర్తి నాగేంద్ర, చింతగుంట చిన్ని శాలువాతో సత్కరించి సాధర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి ఇంటింటికి వెళ్లి "భవిష్యత్తుకు గ్యారెంటీ" బాండ్లు పంపిణీ చేసి రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి జరగబోయే లబ్ధి గురించి సవివరంగా వివరించారు.

అంతకుముందు తర్లుపాడు గ్రామ కార్యకర్తల సమావేశం నిర్వహించి ఓటర్ వెరిఫికేషన్ గురించి వివరిస్తూ కొత్త ఓట్ల చేర్పులు, దొంగ ఓట్ల తీసివేత గురించి కార్యకర్తలకు అవగాహన కల్పించారు.ఈ విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య, వాణిజ్య విభాగం కార్యదర్శి పుచ్చనూతల గోపినాథ్ చౌదరి, తర్లుపాడు మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, తర్లుపాడు యూత్ అధ్యక్షులు మేకల వెంకట్యా దవ్, ఉపాధ్యక్షులు షైక్ ఖైరు బాషా,తర్లుపాడు గ్రామ అధ్యక్షులు గౌతుకట్ల సుబ్బయ్య, కార్యదర్శి ఈర్ల కాశయ్య,తర్లుపాడు మండల బీసీ సెల్ అధ్యక్షులు గుర్రపుశాల నరసింహ, టిడిపి తర్లుపాడు మండల నాయకులు కాళంగి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ ఏసుదాసు, వెన్నా వెంకటరెడ్డి, కుందురు కాసి రెడ్డి, కుందురు సత్యనారాయణ రెడ్డి, కోటపాటి వెంకటేశ్వరరెడ్డి, చింతగుంట్ల చిన్ని, పెద్దిరాజు, పెసల వెంకటేశ్వర్లు, అంగీరేకుల బాలకోటయ్య, వై వెంకటరెడ్డి, కె కాసి రెడ్డి, ఈర్ల శ్రీనివాసులు వనపర్తి నాగేంద్ర తర్లుపాడు గ్రామ కార్యకర్తలు పొదిలి వెంకటేశ్వర్లు, భీమనబోయిన మూగయ్య, భీమన బోయిన వెంకట నారాయణ, ఐ టీడీపీ శ్యామ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర పురోభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - బాపట్ల : చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర పురోభివృద్ధి సాధ్యమని టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. వేగేశన ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం, మీ మాట - నా బాట కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 1వ వార్డు రామకృష్ణ పురంలోని శ్రీ రామాలయం వద్ద నుండి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధానాలను వివరిస్తూ మహిళలకు ప్రాధాన్యతను ఇస్తూ వారికి చీర,నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురుంచి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ మెనిఫెస్టో కరపత్రాలు అందించి పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వేగేశన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంతమందికి వారిందరికి ఒక్కొక్క ఏడాదికి 15వేల రూపాయలు అందిస్తామన్నారు.

ఆడ బిడ్డ నిధి నుండి 18ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీ కి నెలకు 1500లు, దీపం పథకం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. 20లక్షల మంది యువతకు ఉపాధి, నిరుద్యోగులకు యువగాళం నిధి నుంచి నెలకు రూ. 3 వేలు నిరుద్యోగ భృతి కల్పిస్తామన్నారు. ఇంటింటికి మంచినీరు పథకం క్రింద ప్రతి ఇంటికి రక్షిత తాగునీటి కుళాయి కనెక్షన్ అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నాయకురాలు పల్లం సరోజని, దగ్గుమల్లి రాణి, ఝాన్సీ, నజ్మా, ఫరీద్,పల్లం జీవన్, అడె వంశీ, షాలెంరాజు తదితరులు పాల్గొన్నారు.

అపార అవకాశాలు.. స్కాలర్‌షిప్ సదుపాయాలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం: విద్యార్థులకు ఏపీ విదేశీవిద్య కోఆర్డినేటర్ డాక్టర్ కుమార్ అన్నవరపు సలహా సూచనలు కనిగిరిలోని కదిరి బాబూరావు విద్యా సంస్థలో 'అమెరికా విద్య'పై అవగాహన సదస్సు అమెరికాలో చదువుకోవ దానికి అపారమైన అవకాశాలతో పాటు స్కాలర్‌షిప్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విదేశీ విద్య కో ఆర్డినేటర్ డాక్టర్ కుమార్ అన్నవరపు అన్నారు. అయితే, విదేశీ విద్య కోసం అమెరికా వెళ్లాలంటే చక్కని ప్రణాళిక అవసరమని విద్యార్థులకు సూచించారు. ఏపీలోని ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం సీఎస్‌పురంలోని కదిరి బాబూరావు అగ్రికల్చర్ అండ్ హార్టికల్చర్ కాలేజీలో 'అమెరికా విద్య-సలహాలు, సూచనలు' అంశంపై సదస్సు నిర్వహించారు. సదస్సులో కాలేజీ వ్యవస్థాపకుడు కదిరి బాబూరావు, కాలేజీ కార్యదర్శి కదిరి పార్థసారథి తదితరులు పాల్గొనగా, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కుమార్ అన్నవరపు మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విదేశీవిద్యను చేరువ చేసే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దూరదృష్టితో విదేశీ విద్యావిభాగాన్ని ఏర్పాటు చేశారని కొనియాడారు.

ఈ విభాగం విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా విదేశాల్లో చదివే అవకాశం కల్పిస్తోందని చెప్పారు. ఏం చదవాలని అనుకుంటున్నారు? ఎక్కడ చదవాలని అకుంటున్నారు? ఎక్కడెక్కడ ఏయే అవకాశాలున్నాయి? వంటి అంశాల్లో విదేశీ వర్సిటీలకు, మన రాష్ట్ర విద్యార్థులకు మధ్య ఏపీ విదేశీ విద్యా విభాగం అనుసంధానకర్తగా వ్యవహరిస్తుందని ఆయన చెప్పారు. ఇంకా అమెరికా విద్యకు సంబంధించి ఆయన విద్యార్థులకు ఇచ్చిన సలహా, సూచనలు ఆయన మాటల్లోనే..

▲ అమెరికా వెళ్లి చదువుకోవాలనే కోరిక చాలా గొప్పది. ఎందుకంటే, అమెరికాలో లభించే విద్య అంత గొప్పది కాబట్టి. ప్రతి విద్యార్థి మొదట వేసుకోవాల్సిన ప్రశ్న-'అమెరికా ఎందుకు వెళ్లాలనుకుంటున్నాను?'.. 'చదువుకోవ దానికే..' అనేది మీ సమాధానమైతే, అక్కడకు వెళ్లాక కేవలం చదువుపైనే దృష్టిపెట్టాలి.

▲ అమెరికా వెళ్లదలుచుకున్న విద్యార్థి తాను చేయదల్చుకున్న కోర్సుకు తగిన వర్సిటీని ఎంచుకోవాలి. అమెరికాలో దాదాపు 4,000 యూనివర్సిటీలు ఉన్నాయి. ఇవన్నీ అమెరికా ప్రభుత్వం వద్ద ఒక సంస్థగా తమ పేర్లను నమోదు చేసుకుంటాయి తప్పితే, వీటిలోని ఏ ఒక్క వర్సిటీకీ అమెరికా ప్రభుత్వం 'ఉత్తమ యూనివర్సిటీ' అంటూ ప్రత్యేక గుర్తింపును ఇవ్వదు. కొన్ని అధ్యయన సంస్థలు మాత్రమే టాప్-10, టాప్-100 అంటూ జాబితాలను ప్రకటిస్తుం టాయి. కాబట్టి అమెరికా వెళ్లాలనుకునే వారు ఆయా వర్సిటీల ప్రమాణాలను, ట్రాక్ రికార్డును బేరీజు వేసుకుని మంచిది ఎంపిక చేసుకోవాలి.

▲ కోర్సులు, యూనివర్సిటీల ఎంపిక విషయంలో ఎవరిపైనా ఆధారపడకూడదు. అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, గ్రాండ్‌మాస్టర్ డాట్‌కామ్, పీటర్స్ డాట్‌కామ్ వెబ్‌సైట్లు మంచి కోర్సు/వర్సిటీల ఎంపికకు తోడ్పడతాయి.

▲ అమెరికా వీసా పొందే విషయంలో మధ్యవర్తుల (ఏజెంట్లు)ను ఆశ్రయించకూడదు. నిబంధనలను తు.చ. పాటిస్తూ అమెరికాలో ఎందుకు చదవాలనుకుంటున్నారనే ప్రశ్నకు నిజాయతీగా సమాధానం ఇవ్వగలిగితే వీసా మెట్టు ఎక్కినట్టే.

▲ అమెరికా వీసా పొందగోరే విద్యార్థులు మొదట సెవిస్ ఐ-901 ఫీజు చెల్లించాలి. ఈ ఫీజు చెల్లించాలంటే, మీరు ఎంపిక చేసుకున్న వర్సిటీకి సెవిస్ ఆమోదం ఉండాలి. ఈ ఆమోదం ఉన్న వర్సిటీలు మంచివి.

▲ మీరు దరఖాస్తు చేసుకున్న అమెరికన్ వర్సిటీ నుంచి మీకు ఐ-20 ఫామ్ అందిందంటే.. మీకు ఆ వర్సిటీలో ప్రవేశ అనుమతి లభించినట్టే. అమెరికా ఎఫ్-1 వీసా పొందడానికి, అమెరికాలో చదువుకుంటూ ఒక వర్సిటీ నుంచి మరో వర్సిటీకి మారడానికి ఐ-20 ఫామ్ చాలా ముఖ్యమైనది.

▲ వీసా ఇంటర్వ్యూలో నిజాయతీగా వ్యవహరించాలి. చదువు పూర్తికాగానే తిరిగి భారత్‌కు వచ్చేస్తామనే హామీని ఇవ్వాలి. అమెరికాలో అభ్యసించే కోర్సు చేయడానికి తగిన ఆర్థిక వనరులు ఉన్నాయనే విషయాన్ని రూఢీ చేయాలి. ఈ విషయాల్లో మీ నుంచి స్పష్టమైన వైఖరి, దృక్పథం కనిపిస్తే వీసా ఇంటర్వ్యూలో గెలుపొందినట్టే.

▲ మనం మన చుట్టాలింటికి వెళ్తే.. అక్కడెంత ఒద్దికగా, మర్యాదగా ప్రవర్తిస్తామో అమెరికాకు చదువుకోవడానికి వెళ్లిన విద్యార్థులూ అంతే హుందాగా తమ పని పూర్తి చేసుకోవాలి. ఆ దేశ సంస్కృతీ సంప్రదాయాలను, చట్టాలను గౌరవించాలి. వాటికి లోబడి మసులుకోవాలి. తమ పిల్లల్ని అమెరికా చదువులకు పంపాలను కునే తల్లిదండ్రులు ఈ విషయమై పిల్లలకు మంచిచెడుల తర్ఫీదునివ్వాలి.

బాల్య వివాహరహిత ఆంధ్రప్రదేశ్

విశాలాంధ్ర-పామూరు: బాల్య వివాహరహిత ఆంధ్రప్రదేశ్‌గా నిర్మించుటలో ప్రజాప్రతినిధులు మరియు అధికారుల పాత్ర కీలకమని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు.గురువారం స్థానిక స్త్రీ శక్తి భవన్ కార్యాలయ సమావేశం మందిరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మరియు రాష్ట్ర మహిళా భివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సిడిపిఓ పి. సరోజిని అధ్యక్షతన బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 మరియు జి.ఓ. ఎం.ఎస్ 31 పై మండల, గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులకు, అధికారులతో అవగాహన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బత్తుల పద్మావతి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం సాంఘిక దురాచారమన్నారు. బాలల హక్కుల పరి రక్షణ కొరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యావ్యవస్థలో పలు మార్పులు చేసి బాలలందరూ చదువుకోవాలని అమ్మ ఒడి, విద్యా దీవెన,విద్యా వసతి దీవెన వంటి పలు రకాల పథకాలు ఏర్పాటు చేసి బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడం జరుగుతుందని తెలిపారు. బాల్య వివాహాలు జరగకుండా ఉండడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిందే అని అన్నారు. అమ్మాయి వయసు 18 సంవత్సరాలు అబ్బాయి వయసు 21 సంవత్సరాలు దాటిన తర్వాత మాత్రమే పెళ్లిళ్లు చేయాలని, ప్రతి గ్రామంలో బాల్య వివాహాల నిరోధక కమిటీలతోపాటు గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు.బాల్య వివాహల నిషేధ చట్టం 2006 పై అవగాహన కలిగిస్తూ బాల్య వివాహాలు జరిపినట్లైతే ప్రత్యక్షంగా పరోక్షంగా బాల్య వివాహానికి హాజరైనవారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా విధిస్తారని అన్నారు.జీ.ఒ.ఎం.ఎస్ 31 పై అవగాహన కలిగిస్తూ గ్రామస్థాయిలో బాల్య వివాహాల నిరోధక కమిటీలకు చైర్మన్ గా ఉన్న గ్రామ సర్పంచులు బాల్య వివాహాలు జరగకుండా ప్రధాన పాత్ర పోషించాలని అవగాహన కలిగించారు. బాల్య ఎస్ బి సి సి కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని బాల్య వివాహాల రహిత ప్రకాశం జిల్లా గా అడుగులు వేయాలన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఆవుల సురేష్, మండల విద్యాధికారిని కరుణ మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్ కె నాయబ్ రసూల్, బుక్కాపురం సర్పంచ్ ఎం. రాధాకృష్ణ స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు నాయబ్ రసూల్, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు,లార్డ్ సంస్థ ప్రతినిధి ప్రసాద్, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవోగా సుధారాణి పదోన్నతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల మండలం తహశీల్దార్‌గా బాధ్యతలు నిర్వహిస్తు రెవిన్యూ డివిజనల్ అధికారిగా చిన్నం సుధారాణి పదోన్నతి పొందారు. ఈ నేపధ్యంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు ఇనగలూరి మాల్యాద్రిలు బాపట్ల ఏపీఎం సెంటర్ వద్ద తాసిల్దార్ సుధారాణి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని పదోన్నతులు ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు.. వారితో పాటు కొ్ట్ర వెంకట రామకృష్ణ, ఎస్.రామాంజనేయులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికార సభ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బహుజన రాజ్యాధికార సభ 3వ తేదీన చీరాల గడియారం స్తంభం సెంటర్‌లో సాయంత్రం 5 గంటలకు కాన్సిరాం విగ్రహం వద్ద బహిరంగ సభ జరుగుతుందని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు తెలిపారు. ఈ సభకు సంబంధించిన కరపత్రాలను బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ చిర్ర భగత్ సింగ్, జిల్లా ఉపాధ్యక్షులు బడుగు ప్రభాకర్ గౌడ్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కొచ్చర వినయ్ రాజు దాసరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ అందజేత

విశాలాంధ్ర- కనిగిరి: గుంటూరు కస్తూరి హాస్పిటల్లో గుండె ఆపరేషన్ చేయించుకొన్న కొత్త సూర్యనారాయణకు గురువారం చల్లగిరిగల గ్రామ పంచాయతీ వాలంటీర్ వంగేపురం లెనిన్ గుంటూరు వెళ్లి పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారుడు కొత్త సూర్యనారాయణ వాలంటీర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

మిరప పంటపై సస్యరక్షణ చర్యలు

విశాలాంధ్ర-పర్చూరు: మిరప పంటలో తెల్లదోమ ఆశించి జెమినీ వైరస్ వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ సిహెచ్ అప్పారావు తెలిపారు. మండలంలోని నూతలపాడు వద్ద మిరప పంటను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మిరప పంటలో సస్యరక్షణ చర్యలలో భాగంగా ఎకరాకు 25 పసుపు జిగురు అట్టలు ఏర్పాటు చేయాలని, నీమాస్త్రం కాషాయంను వాడాలని సూచించారు. రైతులకు ఖర్చు తక్కువగా ఉంటుందని, దాని ఫలితంతో పంట ఉత్పత్తులు పెరుగుతాయని తెలిపారు. వీరివెంట సీఆర్పీలు, రైతులు ఉన్నారు.

జాతీయ టెన్నిస్ బాల్ క్రికెట్‌కు ఎంపిక

విశాలాంధ్ర - చీరాల రూరల్ : జాతీయస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ కు పెరీరా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఎంపిక అయ్యారు. ఈ నెల 3,4 తేదీలలో మహారాష్ట్ర లోని దొండచ్చా గ్రామంలో జరుగనున్న ఈ టోర్నమెంట్‌కు విద్యార్థులు టీ.పృథ్వీ, డి. బంగారుబాబు, డి. సూర్యాసుహాస్, పి.సంతోష్ ఎంపికయ్యారు. ఈ నలుగురు టోర్నమెంట్ లో ప్రతిభ చూపాలని జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ సెక్రెటరీ, ప్రిన్సిపాల్ సుప్రసన్న, వైసెప్రిన్సిపాల్ జయలక్ష్మి , పిఈటీ జి శాంతివరప్రసాద్, స్కూల్ సిబ్బంది, తదితరులు కోరారు.

విద్యార్థులపై సూక్ష్మ పరిశీలన జరపాలి : డీఈఓ

విశాలాంధ్ర - యద్దనపూడి : ప్రతి విద్యార్థి పై సూక్ష్మ పరిచాలన జరపాలని డీఈవో పివి జె రామారావు అన్నారు. మండలంలోని పోలూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ సుబ్రహ్మణ్యేశ్వరరావ్ తో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల ప్రగతిని పరిశీలించి,విద్యార్థుల చేత లెక్కలు చేయించారు . విద్యార్థుల చేత ఇంగ్లీషు చదివించి సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో జరిగే అన్ని విషయాల్లో టీచర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎప్పటి సిలబస్‌ను అప్పుడు పూర్తి చేస్తూ వర్క్ పుస్తకాలను పూర్తి చేయించి విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్దాలన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యత బాగా ఉండాలని , మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎంఈఓ 2 చిలుకూరి గోపి ప్రధానోపాధ్యాయులు వంశీకృష్ణ పాల్గొన్నారు.

అక్రమ కేసులతో వేధింపులు

విశాలాంధ్ర - చీరాల : రూపాయి అవినీతి నిరూపించకుండా స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టి, ఇన్నర్ రింగ్‌రోడ్, అంగళ్లు ఘటనలపై కేసులు పెట్టి వేధించేందుకు ప్రయత్నించారని, చంద్రబాబు కు బెయిల్ తధ్యమని తెలియడంతో అప్పటికప్పుడు మద్యం టెండర్లలో ఏదో జరిగిందంటూ కేసు పెట్టి వేధింపులకు గురి చేయడానికి ప్రయత్నించారని తెదేపా ఇంఛార్జి ఎం ఎం కొండయ్య అన్నారు. చంద్రబాబుపై పెట్టిన కేసుల విషయమై పత్రికా ప్రకటన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవోలు ఇచ్చిన అజయ్ కల్లం రెడ్డిని కనీసం విచారణ కూడా జరపలేదన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో కల్తీ మద్యం అమ్మకాలతో 24 వేల కోట్లు దిగమింగిన జగన్ రెడ్డి నిస్సిగ్గుగా చంద్రబాబుపై నిందలేస్తూ మద్యం దోపిడీని ప్రజలకు తెలియకుండా చేయాలనుకుంటున్నాడన్నారు.రాష్ట్రంలో మద్యం అమ్మకాలు తయారీ, సరఫరా, డిస్ట్రిబ్యూషన్ పై జగన్ రెడ్డి సిబిఐ విచారణ కోరగలడా అని ప్రశ్నించారు. అధికారంలోకొస్తే మద్యాన్ని పూర్తిగా నిషేధించి ఫైవ్ స్టార్ హోటళ్లకు మాత్రమే పరిమితం చేస్తానని ఊరూరా తిరుగుతూ జగన్ రెడ్డి హామీ ఇచ్చాడనీ, అధికారంలోకి రాగానే కల్తీ మద్యాన్ని పరిచయం చేసి దోపిడీకి తెరలేపి, 40 లక్షల మంది తీవ్ర అనారోగ్యానికి కారణమయ్యాడన్నారు. 30 వేల మంది ప్రాణాలు తీసి ఆడ బిడ్డల మాంగల్యాలు తెంచి, చంద్రబాబు ఏదో చేశాడంటూ కేసు పెట్టడం జగన్‌రెడ్డి పైశాచికత్వానికి నిదర్శనమన్నారు. అనంతరం స్థానిక 21వ వార్డులో భవిష్యత్తుకు గ్యారంటీ, తెదేపా మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలను ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.

ఆదివారం జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్-2

విశాలాంధ్ర -ఒంగోలు : జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్ 2 ఆదివారం జీ ఛానెల్ లో ప్రసారం కానుందని ఆ ఛానెల్ ప్రతినిధి చెప్పారు. అతిథిగా పాల్గొన్న ఆర్జీవీ సీరి యల్స్, జీ తెలుగు కుటుంబంపై ప్రశంసలు కురిపించారని, నేచురల్ హీరో నాని రాకతో కార్యక్రమం మరింత సరదాగా మారిందన్నారు. ప్రముఖ యాంకర్ సుమ, రాజీవ్ కనకాల తమ 25వ వివాహ వార్షికోత్సవాన్ని ఈ అవార్డు వేదికపైనే జరుపుకున్నారన్నారు. వీరి ప్రేమ కథకు ప్రేక్షకులు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారని, ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసేలా ద్రౌపదిగా నయని నటన, రష్మీ, కావ్య కళ్యాణ్ రామ్‌ల అద్భుతమైన ప్రదర్శనతో ప్రేక్షకులను ఉర్రూతలూ గించారన్నారు. ఉత్తమ యాంకర్, ఎవర్ గ్రీన్ కపుల్, పాపులర్ మేల్ ఫేస్ వంటి అవార్డులతో పాటు మరిన్ని అవార్డులతో నటీనటులను జీ తెలుగు సత్కరించిం దన్నారు. సరదాగా సాగిన ఈ కార్యక్రమానికి బుల్లితెర నటీనటులతో పాటు టాలీవుడ్ తారలు, ప్రముఖులు హాజరై మరింత కళను జోడించారని, నవంబర్ 5న సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో ప్రసారమయ్యే జీ కుటుంబం అవార్డ్స్ పార్ట్-2లో అంగరంగ వైభవంగా సాగిన కార్యక్రమంలో ప్రముఖ సినీ తారలు సంయుక్త మీనన్, సుహాస్, పాయల్ రాజ్ పుత్, తరుణ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

బాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు

విశాలాంధ్ర-గుంటూరు : చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమని టీడీపీ గుంటూరు నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణ పేరుతో టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజు చేపట్టిన సైకిల్ యాత్ర గురువారం గుంటూరుకు చేరింది. నల్లచెరువు మూడు బొమ్మల సెంటర్ వద్ద దేగల ప్రభాకర్ ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు యాత్రకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేగల ప్రభాకర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల పిల్లలకు మేనమామ అంటూనే ఎన్నో ఏళ్లుగా వారి కోసమే అమలు అవుతున్న 27 పథకాలు రద్దు చేశారని మండిపడ్డారు. నాలుగున్నరేళ్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై జరుగుతున్న అన్యాయాలపై జగన్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.